నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement
03.
22 నవంబర్ 2023
పేజీలు 8

**బాలన్ డి ఓర్**

2023కు బాలన్ డి ఓర్ అవార్డు లియోనల్ మెస్సీ అక్టోబర్ 31న పారిస్‌లో అందుకున్నాడు. మెస్సీ ఈ అవార్డును అందుకోవడం రికార్డు స్థాయిలో ఇది ఎనిమిదోసారి. మెస్సీ తర్వాత ఈ అవార్డును అత్యధికంగా క్రిస్టియానో రొనాల్డో (5) అందుకున్నాడు. మహిళల విభాగంలో ఈ అవార్డును స్పెయిన్ ఫుట్‌బాలర్, బార్సిలోనా సెంట్రల్ మిడ్‌ఫీల్డర్ ఎయిటనా బొన్‌మాటి అందుకుంది. ఆమె ఈ అవార్డును అందుకోవడం ఇదే తొలిసారి.

# మౌర్యుల పాలనకు ఆధారాలు.. అర్థశాస్త్రం, ఇండికా గ్రంథాలు

- భారతదేశంలో ఒక నిర్దిష్టమైన, సమర్థమైన పరిపాలనా వ్యవస్థను ప్రప్రథమంగా ఏర్పాటు చేసింది మౌర్యులు. వీరి పాలనా విధానాన్ని తెలుసుకోవడానికి ముఖ్య ఆధారాలు కౌటిల్యుని అర్థశాస్త్రం, మెగస్తనీస్ ఇండికా గ్రంథాలు.
- రాజనీతిని వివరించే గ్రంథాల్లో అర్థశాస్త్రం ఆణిముత్యం. అంతకు ముందు ప్రాచుర్యంలో ఉన్న సిద్ధాంతాలను కూడా ఇది విశ్లేషిస్తుంది.
- మౌర్యుల పరిపాలనా విధానాన్ని విపులంగా మనకు అందిస్తున్న గ్రంథం కూడా ఇదే.
- మెగస్తనీస్ రచించిన ఇండికా నాటి పాలనా విధానం, సామాజిక ఆర్థిక పరిస్థితులను తెలుపుతుంది. మెగస్తనీస్ విదేశీయుడు. భారతీయ సంస్కృతి పరిజ్ఞానం ఇతనికి పూజ్యం కాబట్టి ఇతని రచనను మంచి విమర్శగా స్వీకరించవలసి ఉంటుంది.
- పాటలీపుత్ర నగర పాలన గురించి, సైనిక మండలాల గురించి సవివరంగా మెగస్తనీస్ ఈ గ్రంథంలో వర్ణించాడు.
- మౌర్యుల పాలనలో రాజు సర్వోన్నతాధికారి ఆరు లక్షల సైనికులు గల సిద్ధ సైన్యంపై రాజుకు సంపూర్ణ నియంత్రణ ఉండేది.
- సైనిక వ్యవహారాల్లో పరిజ్ఞానం గల 30 మంది సభ్యులతో ఏర్పాటైన 6 సంఘాలు (నౌకా సైన్యం, కాల్బలం, అశ్విక దళం, రథ బలం, గజబలం, సైన్యావసరాలను రవాణా చేసే శాఖ) రాజుకు సహాయపడేవి.
- కౌటిల్యుడు రాజును ధర్మ ప్రవర్తకుడు అని పిలిచేవాడు. న్యాయపాలనలో రాజు సర్వోన్నత నిర్ణేత.
- పరిపాలకునిగా సచివ, ఆమాత్య, మంత్రి వంటి ఉన్నతోద్యోగులను పురోహిత, గూఢచారి మొదలైన ముఖ్య ఉద్యోగులను రాజే నియమించేవాడు.
- ముఖ్యమైన అధికారులను తీర్థులు అని పిలిచేవారు.
- అత్యున్నతమైన అధికారులు, మంత్రి, పురోహితుడు, సేనాపతి, యువరాజు.
- కౌటిల్యుని అర్థశాస్త్రం ప్రకారం రాజ్యం ఆర్థిక వ్యవహారాలను అజమాయిషీ చేయడం కోసం రాజు 27 మంది అధ్యక్షులను నియమించేవాడని తెలుస్తుంది.
- కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం మౌర్యసామ్రాజ్య కాలంలో వచ్చిన కొత్త పరిణామం బానిసలను వ్యవసాయ కార్యకలాపాల్లో ఉపయోగించడం. ఇది మౌర్యుల కాలంలోనే మొట్టమొదటగా పెద్ద ఎత్తున వచ్చిన మార్పు.
- పన్నులు నిర్ణయించే పెద్ద అధికార యంత్రాంగం మొదటిసారిగా మనకు మౌర్యుల కాలంలోనే కనిపిస్తుంది.
- శాసన నిర్మాతగా సంప్రదాయ నిబంధనలను, ఆచారాలను కాపాడుతూ ఆజ్ఞలు, ఉత్తర్వులను రాజే ప్రకటించేవాడు.
- మౌర్యుల పాలనా వ్యవస్థ ప్రధానంగా రెండు అంచెలు. మొదటిది కేంద్ర ప్రభుత్వం, రెండోది రాష్ట్ర ప్రభుత్వం.
- కేంద్రంలో రాజు, మంత్రి పరిషత్ సభ్యులు ఇతర ఉన్నతోద్యోగులు ఉండేవారు.
- రాజ్యంలో ప్రధానంగా 4 రాష్ట్రాలు ఉండేవి. ఉత్తర ప్రాంత రాష్ట్రానికి రాజధానిగా తక్షశిల, మధ్య ప్రాంత రాష్ట్రా (అవంతి రాష్ట్రం) నికి రాజధానిగా ఉజ్జయిని, దక్షిణ ప్రాంత రాష్ట్రానికి రాజధానిగా సువర్ణగిరి, తూర్పు భాగ రాష్ట్రానికి గిర్నార్ రాజధానిగా ఉండేవి.
- తూర్పు (ప్రాచ్య) ప్రాంతం, మధ్య ప్రాంతం రాజు ఆధిపత్యంలోనే ఉండేవి.
- మిగిలిన రాష్ట్రాలకు పాలనాధిపతులను నియమించేవారు.

## కేంద్ర ప్రభుత్వం

- మౌర్యపాలనా సిద్ధాంతరీత్యా ఏక వ్యక్తి నిరంకుశ పాలన, కానీ ఆచరణలో రాజు నిరంకుశుడు కాడు.
- రాజుకు పాలనా నిర్వహణలో మంత్రి పరిషత్ ఉండేది. ఇది రాజుకు సలహాలనిస్తూ ఉంటుంది.
- అమాత్య– ఉద్యోగపాలనా కార్యనిర్వహణాధికారి
- అధ్యక్ష– వివిధ భాగాల మధ్య సంధాన కర్త
- సన్నిధాత– ముఖ్యకోశాధికారి (ఖజానా అధికారి)
- సమాహర్త– ముఖ్య రెవెన్యూ అధికారి (ఆదాయ శాఖకు ముఖ్య అధికారి, పన్ను వసూలు చేసే అధికారి)
- ప్రతిహార– అంతపుర ద్వార పాలకుడు
- ప్రశస్తి– రక్షక భటాధికారి
- దుర్గపాల– దుర్గాధిపతి
- అంతపాల– రాజ్య సరిహద్దు ప్రాంత అధికారి
- దండపాల– ముఖ్య పోలీస్ అధికారి
- అక్షపటల్– ముఖ్య గణాధికారి
- కార్మిక– ఉత్తరప్రత్యుత్తరాలు జరిపే లేఖకుడు
- ధర్మ మహామాత్ర– ధర్మ ప్రచారానికి నియమించే అధికారి
- అంత మహామాత్ర– సరిహద్దు ప్రజలు, గిరిజనుల సంక్షేమానికి కృషి చేసే అధికారి
- మహామాత్ర– నగర న్యాయమూర్తి
- సేనాపతి– సైన్యాధిపతి
- ఇతిహిజిక మహామాత్ర– స్త్రీల పర్యవేక్షణాధికారి
- గణికాధ్యక్ష– వేశ్య పర్యవేక్షణాధికారి
- గూఢపురుష (ఛార)– గూఢచారి (గ్రీకు రచయితలు ఎపిస్కోపై, అనీ ఇఫోరి అని గూఢచారులను గురించి పేర్కొన్నారు) కౌటిల్యుడు అర్థశాస్త్రంలో ఒకే చోట ఉండే గూఢచారులను సంస్థ అని, పర్యటిస్తూ ఉండే గూఢచారులను సంచార అని ప్రస్తావించాడు.
- రూప దర్శక– నాణేలను పర్యవేక్షించేవాడు
- కేంద్ర ప్రభుత్వంలో ప్రతి శాఖకు అధ్యక్షులు అనేవారు అధికారులుగా ఉన్నట్లు, వీరు దాదాపు 27 మంది ఉన్నట్లు, వీరు ప్రభుత్వానికి రెవెన్యూ తెచ్చే వివిధ పనులు చేపట్టినట్లు అర్థశాస్త్రం ద్వారా తెలుస్తుంది.

### ముఖ్యమైన శాఖలు – అధ్యక్షులు

- సీతాధ్యక్ష– రాజు భూముల గురించి పర్యవేక్షించే అధికారి,
- పణ్యాధ్యక్ష– వ్యాపారాన్ని పర్యవేక్షించే అధికారి
- సంస్థాధ్యక్ష– మార్కెట్‌లను పర్యవేక్షించే అధికారి
- పాతాధ్యక్ష– తూనికలు, కొలతలను పర్యవేక్షించే అధికారి
- శుల్కాధ్యక్ష– పన్నులు పర్యవేక్షించే అధికారి
- నవాధ్యక్ష– ఓడలను పర్యవేక్షించే అధికారి
- అకరాధ్యక్ష– గనులను పర్యవేక్షించే అధికారి
- గణికాధ్యక్ష– వేశ్యలను పర్యవేక్షించే అధికారి
- ఇతిహిజిక మహామాత్ర– స్త్రీల అభివృద్ధిని చూసే అధికారి
- ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొన్న మౌర్య చక్రవర్తులు ప్రజాభిప్రాయాలకు అద్దం పట్టే పౌర, జనపద సభలు అనే ప్రజా ప్రతినిధులతో కూడిన సంస్థలను సమావేశపరిచి ప్రభుత్వ కార్యక్రమాలను చర్చించేవారు.
- భూమి శిస్తు రాజ్యానికి ముఖ్య ఆదాయం. పంటలో ఆరోవంతు నుంచి నాలుగో వంతు వరకు భూమి శిస్తుగా ఉండేది.
- ప్రధానంగా బలి, భాగ అనే పన్నులుండేవి. బలి అంటే భూమిపై పన్ను. భాగ అంటే వ్యవసాయ ఉత్పత్తిపై పన్ను.




- పై రెండూ కలిసి 1/6వ వంతు నుంచి 1/4వ వంతు వరకు భూమి సారాన్ని బట్టి ఉండేవి. ప్రణయ అనే పన్ను సంవత్సరానికి రెండు పంటలు వేసే రైతులపై ఉండేవి. లిస్టి వందికాలు అంటే వెట్టిచాకిరీ చేసే బానిసలు. వీరిని వ్యవసాయ భూముల్లో ఉత్పత్తి కోసం ఉపయోగించేవారు. అశోకుడు కలింగ యుద్ధం తర్వాత యుద్ధం మానుకున్నాడు. కానీ కళింగ యుద్ధానంతరం ఓడిపోయి చేజిక్కిన 1,50,000 మంది సైనికులను మాత్రం వదిలిపెట్టకుండా వారందరినీ వ్యవసాయ కార్యకలాపాలకు వాడుకున్నాడు.
- పిండాకార అంటే యుద్ధ సమయంలో సహాయం కోసం కొన్ని గ్రామాలపై ఉమ్మడిగా విధించే పన్ను.
- పన్ను ఎగవేతను మౌర్యులు చాలా కఠినమైన అంశంగా పరిగణించేవారు.
- అధికారులకు పెద్దస్థాయిలో జీతాలు ఉండేవి. దానితో పన్నుల నుంచి వచ్చిన ఆదాయంలో ఎక్కువ భాగం వీరికి ఖర్చు అయ్యేది.
- కేంద్ర ప్రభుత్వంలోని అధికారులకు ఒక్కొక్కరికి 48000 తోల నాణేలు జీతంగా ఉండేది. తోల నాణేలు అంటే బంగారు నాణేలు.
- న్యాయశాఖకు గ్రామ పంచాయతీ ప్రాతిపదిక, రాజు ఆస్థానం ఉన్నత న్యాయస్థానం, ఆస్తి తగాదాల పరిష్కారానికి ధర్మస్థయ, అపరాధ విచారణ కోసం కంఠకశోధన అనే ప్రత్యేక న్యాయస్థానాలు ఉండేవి. శిక్షలు కఠినంగా ఉండేవి. అయితే అశోకుని కాలంలో ఈ కాఠిన్యతను తగ్గించాడు.

## రాష్ట్రప్రభుత్వం

- పరిపాలనా సౌలభ్యం కోసం సామ్రాజ్యాన్ని జనపదాలుగా విభజించారు.
- ప్రధానంగా తక్షశిల, అవంతి, పాటలీపుత్రం, గిర్నార్ రాజధాని నగరాలుగా ఉన్న ఉత్తరాపద జనపదాలు.
- ఉజ్జయిని, కళింగ, సౌరాష్ట్ర రాజధాని నగరాలుగా ఉన్న దక్షిణాపద జనపదాలు.
- జనపదాలకు రాష్ట్ర పాలకులుగా రాజకుమారులను (ఆర్యపుత్ర కుమార) నియమించేవారు. వీరిని కుమారాలు అనేవారు.
- రాష్ట్రంలో చిన్న పాలనా విభాగాల అధికారులను స్థానిక ప్రజల నుంచి ఎన్నిక చేసేవారు. జన్మతా విదేశీయుడైన స్థానిక వ్యక్తిని గిర్నార్ ప్రాంతానికి అధిపతిగా నియమించినట్లు శాసనం ద్వారా తెలుస్తుంది.
- జనపదాన్ని ప్రదేశాలు (జిల్లాలు లేదా ఆహారములు)గా విభజించారు. దీనికి అధికారి పురుషుడు.
- పరిపాలనా యంత్రాంగానికి గ్రామమే ప్రాతిపదిక. దీనికి అధికారి గ్రామికుడు.
- ప్రాదేశిక– జిల్లా అధికారి, పాలనా వ్యవహారాల పర్యవేక్షణ కోసం పర్యటించే అధికారి.
- రజ్జుక– జిల్లా న్యాయాధికారి, భూసర్వే మదింపు చేసే అధికారి
- యుక్త – జిల్లా కోశాధికారి, స్థానిక–ప్రదేశంలోని 4వ భాగానికి పర్యవేక్షణ, గోపునిపై పర్యవేక్షణాధికారి.
- గోప– జిల్లా దిగువస్థాయి భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారి.
- ప్రతివేదిక– ప్రజల సమాచారాన్ని రాజుకు చేరవేసే అధికారి (ఇతడు పులిసానితో కలిసి పనిచేసే వాడు)
- పులిసాని– దిగువస్థాయిలో రాజు ప్రతినిధి (ఆధునిక పౌరసంబంధాల ఉద్యోగుల వంటి వారు, యుక్త హోదాకు సమానమైన హోదా కలిగి ఉండేవాడు)
- గ్రామిక– గ్రామపాలనాబాధ్యుడు, ఆగ్రోనోమోయి– మార్కెట్ కమిషనర్ (మెగస్తనీస్ భూమిశిస్తు వసూలు చేసే అధికారి ఆగ్రోనోమోయిలుగా పేర్కొన్నాడు)
- ప్రతి జిల్లాలోను రజ్జుక, యుక్త అనే ఇద్దరు ముఖ్య అధికారులు ఉండేవారు. రజ్జుక న్యాయాధికారిగా పని చేస్తూనే పన్నులు కూడా వసూలు చేసేవాడు.
- రజ్జుక, యుక్త, గ్రామీణ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముక వంటి వారు.
- నేడు కలెక్టర్ నిర్వహించే విధులను ఆనాడు అశోకుని కాలంలో రజ్జుక నిర్వహించేవాడు. గ్రామీణ న్యాయస్థానాలపై రజ్జుక అధ్యక్షత వహించేవాడు. అశోకుని 13వ శిలాశాసనంలో యుక్తల ప్రస్తావన ఉంది. వీరు కింది స్థాయి అధికారులు. వీరు పాలనా వ్యవహారాలు, లెక్కలు, పద్దులు సరిచూడటం చేస్తారు.
- జిల్లా పరిపాలనకు, గ్రామ పరిపాలనకు మధ్యస్థాయిలో గోప, స్థానిక అనే ముఖ్య అధికారులు ఉండేవారు. 10 గ్రామాల సమూహానికి సంబంధించిన లెక్కలను, పద్దులను గోప అనే అధికారి పర్యవేక్షించేవాడు.
- ప్రతి గ్రామంలో గ్రామపెద్ద (గ్రామిక) గ్రామ పరిపాలన విషయాలను చూస్తూ, గోపకు బాధ్యత వహిస్తాడు.

## నగర పాలన

- నగర పాలనాధికారి నాగరికుడు. ఇతనికి 30 మంది సభ్యులున్న సంఘం తోడ్పడుతుంది. ఈ సంఘం 6 వర్గాలుగా ఉంటుంది. అవి 1) పరిశ్రమలు 2) విదేశీయుల సౌకర్యాలు 3) జనన, మరణ లెక్కలు 4) వాణిజ్యం, వ్యాపారం, తూనికలు, కొలతలు 5) వస్తు విక్రయం 6) సుంకాల వసూలు.
- పాటలీపుత్రంలోని నగర పాలనా వ్యవస్థను గురించి మనకు మెగస్తనీస్ ఇండికా ద్వారా లభిస్తుంది.

### ప్రాక్టీస్ బిట్స్

1. మౌర్యుల కాలంలో సంగ్రహ, ద్రోణముఖ, ప్రాదేశిక అనేవి? (బి)
   ఎ) గ్రామసభలు బి) న్యాయస్థానాలు
   సి) విద్యాపీఠాలు డి) మంత్రిమండలి
2. కింది వాటిలో సరైనవి? (డి)
   ఎ) మౌర్యుల కాలంలో ముఖ్యమైన అధికారులను తీర్థులు అని పిలిచేవారు
   బి) రాజ్య భూములను పర్యవేక్షించే అధికారి సీతాధ్యక్ష
   సి) ఎ సరైంది
   డి) రెండూ సరైనవే
3. పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని మౌర్యులు ఏ విధంగా విభజించారు?
   ఎ) జనపదాలు బి) ఆహారాలు
   సి) విషయాలు డి) ఇక్తాలు
4. కింది వాటిని జతపరచండి? (ఎ)
   1) సన్నిధాత ఎ) కోశాధికారి
   2) సమాహర్త బి) పన్ను వసూలు చేసే అధికారి
   3) ఇతిహిజిక మహామాత్ర సి) స్త్రీల పర్యవేక్షణాధికారి
   4) అంతపాల డి) రాజ్య సరిహద్దు ప్రాంత అధికారి
   ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
   బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
   సి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
   డి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

- నగరంలోని శాంతిభద్రతలు కాపాడటం, నగర పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించడం, కరువు కాటకాలు వచ్చినప్పుడు ధాన్యాగారాల నుంచి ధాన్యాన్ని పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలను నాగరికుడు పర్యవేక్షిస్తుంటాడు. ఇతనికి గోప, స్థానిక అనే అధికారులు సహాయకులుగా ఉంటారు.
- జనాభా లెక్కల సేకరణ గురించి ఇండికా, అర్థశాస్త్రం రెండింటిలో కూడా పేర్కొన్నారు.
- అశోకుడు ఐదేళ్లకోసారి నగరాల్లోని న్యాయ పరిపాలనా తీరుతెన్నులను తనిఖీ చేయడానికి ఒక మహామాత్రను పంపేవాడు.

## న్యాయపాలన

- మౌర్యుల కాలంలో 10 గ్రామాలకు సంగ్రహ న్యాయస్థానం. 400 గ్రామాలకు ద్రోణముఖ న్యాయస్థానం, 800 గ్రామాలకు ఒక ప్రాదేశిక న్యాయస్థానం ఉండేది.

**సాసాల మల్లికార్జున్**
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కోరుట్ల

